




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNUSDAY 11TH MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 338 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 11 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 338 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## న్యాయవ్యవస్థ అవినీతి పాఠ్యాంశం తొలగించాం

- సుప్రీం కోర్టుకు ఎన్‌సిఇఆర్‌టి బహిరంగ క్షమాపణలు

న్యూఢిల్లీ, 8వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం సుప్రీంకోర్టుకి బహిరంగ క్షమాపణలు తెలిపింది. న్యాయవ్యవస్థలో 'అవినీతి'గురించి పాఠ్యపుస్తకంలో ప్రస్తావించడంపై సుప్రీంకోర్టు రెండు వారాల క్రితం ఎన్‌సిఇఆర్‌టిని మందలించిన సంగతి తెలిసిందే. ఈ అధ్యాయంపై సుమోటోగా కేసు నమోదు చేసిన సుప్రీంకోర్టు.. పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. దీంతో ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

## దేశీయంగా 10-శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

- గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం
- పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు
- కృత్రిమ కొరత సృష్టిస్తే అత్యవసర చట్టం ప్రయోగం
- కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ
- పెట్రో, గ్యాస్ నిల్వలు, సరఫరాలపై సమీక్ష




న్యూఢిల్లీ,మార్చి10( (అక్షరం న్యూస్): దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉ త్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా

మిగతా 2వ పేజిలో..

## ఇంధన ధరలు దిగి వస్తాయి

- త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగుస్తుంది
- ట్రంప్ సంచలన ప్రకటన



వాషింగ్టన్,మార్చి10 (అక్షరం న్యూస్) ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని,వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్ కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూడా గట్టి హెచ్చరికలు చేయడంతోనో ఏమో యుద్దానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను

మిగతా 2వ పేజిలో..

## హైదరాబాద్ చేరుకున్న గవర్నర్

- శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన సిఎం



హైదరాబాద్, మార్చి 10 (అక్షరం న్యూస్) తెలంగా ణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం ఉద యం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకు న్నారు. ఎయిర్ పోర్టు కు చేరుకున్న సిఎం రేవంత్ తదితరు లు గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉన్నారు. అనంతరం గవర్నర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.



## పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలి
- ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు వెళ్లే దారుల్లో సూచిక బోర్డులు
- పర్యాటక శాఖ బస్సులను నిరుపయోగంగా ఉంచరాదు
- స్పెషల్ ప్యాకేజీలు, ప్రత్యామ్నాయ రూట్ల ద్వారా ఆదాయాన్ని పెంచాలి
- రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి
- పర్యాటక శాఖ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్,మార్చి10 (అక్షరం న్యూస్)తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం

మిగతా 2వ పేజిలో..

## మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

- హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు
- వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష



హైదరాబాద్,మార్చి10 (అక్షరం న్యూస్) :రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరించుకుని మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక

మిగతా 2వ పేజిలో..

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం

- జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు
- చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్
- విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ
- కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ,మార్చి10 (అక్షరం న్యూస్) లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు.

స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై

మిగతా 2వ పేజిలో..

## దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

- ఏకంగా రూ. 8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు
- జల్ జీవన్ మిషన్ పొడింపునకు మరో రూ.8.7 లక్షల కోట్ల
- అంతర్జాతీయ విమానాశ్రయంగా మధురై ఎయిర్‌పోర్టు
- రూ.2,905 కోట్లతో సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ ఫోర్‌లేన్ రోడ్డు
- రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి
- రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ మధ్య 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు
- కేంద్ర కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,మార్చి10 (అక్షరం న్యూస్) ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ.8.7 లక్షల కోట్లను కేటాయించింది. ముధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం -ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను

మిగతా 2వ పేజిలో..

## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

- ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్,మార్చి10 అక్షరం న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు.

మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని

మిగతా 2వ పేజిలో..

# దేశీయంగా 10-శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

➢ మొదటి పేజీ తరువాయి

అంతర్జాతీయ పరిణామాల వల్ల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలను అధిగమించి, దేశీయ అవసరాలకు తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. సామాన్య ప్రజలకు వంట గ్యాస్ ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్‌పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఎల్‌పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్‌పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ఎల్‌పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణకు ముందువలే భారత రిఫనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

హిమాయత్ నగర్ లోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) కార్యాలయంలో సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి,ఇతర ఉన్నతాధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పర్యాటక ఆస్తుల వినియోగం, ప్రాచుర్యం, ప్రచారం, ఆదాయ మార్గాలు, హరిత హోటళ్ల నిర్వహణ, పెండింగ్ పనులపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ప్రధాన పర్యాటక ప్రాంతాలలో సూచిక బోర్డులు, ఫుడ్ కోర్టులు, టూరిజం సమాచార కేంద్రాలు వంటి ప్రాథమిక సౌకర్యాల స్థితిగతులపై మంత్రి సమీక్షించారు. బోటింగ్ సౌకర్యాలు, కాటేజీలు, వ్యూ పాయింట్లు, హరితహోటళ్ల నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, పర్యాటకుల సంఖ్య పెరిగేలా, వారికి మరింత సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రపంచ పర్యాటక ముఖ చిత్రంలో తెలంగాణ కీలక స్థానంలో ఉండాలనే సీయం రేవంత్ రెడ్డి అకాంక్షలకు అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధి, బ్రాండింగ్, ప్రమోషన్, ప్రచారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఞాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి తెలంగాణను ఆకర్షణీయమైన టూరిజం గమ్యస్థానంగా తీర్చిద్దేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని చెప్పారు. పర్యాటక ప్రచారంపై ఆయా రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి వాటికి ధీటుగా మన పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులు సులభంగా చేరుకునేలా సూచిక బోర్డులను (డైరెక్షన్ సైనేజ్) ఏర్పాటు చేయాలని, సాధ్యమైనంత త్వరగా వీటిని పూర్తి చేయాలన్నారు. కేవలం దారి చూపడమే కాకుండా, ఆయా ప్రాంతాల చరిత్ర, ప్రాధాన్యతను బోర్డులపై క్లుప్తంగా వివరించాలని తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు, కళాకారులను ప్రోత్సహించేందుకు పర్యాటక కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. మన కళలు, మన భాష, మన సంస్కృతి మన అస్తిత్వానికి ప్రతీకలు. వాటిని పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించేందుకు కృషి చేయాలి. కళాకారులకు తగిన గుర్తింపు, ఆర్థిక చేయూత అందించే దిశగా చర్యలు ఉంటాడాలి. ప్రసిద్ధ ప్రదేశాల్లో హంపి థియేటర్లు నిర్మించాలని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. పర్యాటక శాఖ ఆద్వర్యంలో ఆయా రూట్లలో నడుస్తున్న బస్సుల వివరాలను, ఆదాయంపై మంత్రి ఆరా తీశారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం పర్యాటక ప్యాకేజీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేయడంతో గణనీయంగా ఆదాయం తగ్గిందని మంత్రికి

అధికారులు సర్ది చెప్పే ప్రయత్నం చెప్పగా మంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి బస్సులను కొనుగోలు చేశామని, వాటిని నిరుపయోగంగా ఉంచడం వల్ల ఆదాయం కొల్పోవాల్సి వస్తుందని, స్పెషల్ ప్యాకేజీలు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి, ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా చేపట్టిన సుమారు 84 పనుల పురోగతిపై ప్రాజెక్ట్ ల వారీగా సమీక్ష నిర్వహించారు. పరిపాలనాపరమైన అనుమతులు మంజూరై... ఇంకా టెండర్ల దశలో ఉన్న, పనులు ప్రారంభం కాని వాటిపై ఆరా తీశారు. ప్రభుత్వ అనుమతుల వచ్చిన వెంటనే టెండర్లు పిలచి, త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రధాన కార్యాలయం నుంచి రోజువారీ నివేదిక తెప్పించుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనులను మరింత వేగవంతం చేయాలని అన్నారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా నిరర్థకంగా ఉన్న పర్యాటక స్థలాలను వినియోగంలోకి తెచ్చి ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను అన్వేషించాలని, దీనికి సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు.

# ఇంధన ధరలు దిగి వస్తాయి

➢ మొదటి పేజీ తరువాయి

సాధించడానికి చేరువలో ఉన్నామని, ఇరాన్‌పై దాడిని, మధ్యప్రాచ్యంలోని చెడును వదిలించడానికి అమెరికా చేసిన విహారయాత్రగా ట్రంప్ అభివర్ణించారు. ఆ విహారయాత్ర స్వల్పకాలికంగానే ఉంటుందని తెలిపారు. మియామి గోల్ఫ్ క్లబ్‌లో రిపబ్లికన్ చట్ట సభ్యులతో జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. 'ఇరాన్ యుద్ధం ఈ వారంలోనే ముగుస్తుందా' అనే ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. 'లేదు. కానీ త్వరలోనే ముగుస్తుంది' అని జవాబిచ్చారు. 'మా సైనిక లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పెద్ద అడుగులు వేస్తున్నాం. ఇరాన్‌లోని బలగాలను పూర్తిగా తుడిచిపెట్టేశాం. అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. అలా చేస్తే ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. మెరికా, ఇజ్రాయెల్‌పై దాడిని పొడిగించేందుకు ఇరాన్‌కు తగినంత సామర్థ్యం లేదు కాబట్టి, యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడంతో ఆయన వారసుడిగా మొజ్తాబా ఖమేనీ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను ఎంపిక చేయడం పట్ల తాను చాలా నిరాశ చెందానని, అయితే కొత్త సుప్రీం లీడర్‌పై దాడి చేసే ఉద్దేశం తనకు లేదని ట్రంప్ తెలిపారు.

# రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

➢ మొదటి పేజీ తరువాయి

కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు

సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

➢ మొదటి పేజీ తరువాయి



కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి

మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు

ఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్లు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు' అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు.

# దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

➢ మొదటి పేజీ తరువాయి

కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపునిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ౹÷శవ్యాప్తంగా రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

# మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

➢ మొదటి పేజీ తరువాయి

రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది.డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్జడెట్ వినియోగం, వచ్చే ఏడాది బ్జడెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బ్జడెట్ ప్రతిపాదనలు సమర్పించగా వాటిలో పలు మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రూపాయి కూడా. పెండింగ్ పడకుండా, వెనక్కి పోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా గ్రామాలకు కేంద్ర నిధులు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, ఈనేపథ్యంలో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటాను సాధించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్రానికి రాష్ట్రం భారీగా పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను సమర్థంగా సాధించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు చేస్తే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండవన్నారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు పెండింగ్లో ఉన్నాయని, అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు సమర్పించి వాటిని త్వరగా విడుదల చేయించు కోవాలన్నారు. 99 రోజుల ప్రణాళికల్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాల వారీగా నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాలను త్వరితగతిన పూర్తి వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి ఈ భవ నాలను ప్రారం భించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆనంతరం వాటర్ షెడ్ డెవలప్మెంట్ కార్యక్రమంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆదివాసి, ఏజన్సి, గిరిజన ప్రాంతాల్లో అనేక వాగులు ఉన్నప్పటికీ వేసవికాలంలో సాగు, తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.

## కన్నబిట్టను అమ్ముకున్న దంపతులు

మెదక్,మార్చి10 జిల్లాలో దారుణం జరిగింది. డబ్బుల కోసం పుట్టిన వారం రోజులకే కన్న కొడుకును తల్లిదండ్రులు అమ్ముకున్నారు. హవేలీఘనాపూర్ మండలం లింగసానిపల్లి తండాకు చెందిన ఓ గిరిజన మహిళ గత నెల 10వ తేదీన పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే డబ్బులు అవసరం కావడంతో వారం రోజులకే ఆ బిడ్డను కామారెడ్డి జిల్లాక చెందిన దంపతులకు అమ్మేశారు. అయితే, అంగన్‌వాడీ కేంద్రం నుంచి గుడ్లు, ఆహారం తీసుకోవడానికి గిరిజన మహిళ వెళ్లకపోవడంతో ఆరా తీసేందుకు అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు వారింటికి వెళ్లింది. అయితే ఇంటికి తాళం వేసి ఉండటంతో అనుమానం వచ్చి ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన ఐసీడీఎస్ అధికారులు.. సదరు గిరిజన దంపతులను వేరే గ్రామంలో గుర్తించారు. వారిని పట్టుకుని బిడ్డ ఏదని ప్రశ్నించగా.. కామారెడ్డికి చెందిన దంపతులకు బిడ్డను రూ.1.7 లక్షలకు అమ్మేసినట్లు వెల్లడించారు. దీంతో వారిని తీసుకెళ్లి హవేలీఘనాపూర్ పోలీసులకు అప్పగించారు.

# రైతులకు రూ.1.11 కోట్ల సబ్సిడీతో
# వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ

- **63 మంది రైతులకు రోటోవేటర్లు, గడ్డి కట్టే యంత్రాలు అందజేత**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 10 అక్షరం న్యూస్;
రైతులకు ఆధునిక వ్యవసాయ సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం వ్యవసాయ యాంత్రికరణకు ప్రాధాన్యత ఇస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను పంపిణీ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన రైతులకు మొత్తం 103 యూనిట్లకు గాను రూ.1 కోటి 11 లక్షల విలువైన సబ్సిడీ మంజూరు చేయగా, అందులో భాగంగా తొలి విడతగా 63 మంది లబ్ధిదారులైన రైతులకు రోటోవేటర్లు, గడ్డి కట్టలు కట్టే యంత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలు అందించడం ద్వారా వ్యవసాయ పనులు సులభతరం అవుతాయని తెలిపారు. గత ప్రభుత్వం వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. రైతులు నానో యూరియా, నానో డీఏపీ, నానో పొటాష్ వంటి ఎరువులను ఉపయోగించాలని సూచించారు. కేజీ వీల్స్ ఉన్న ట్రాక్టర్లు రోడ్లను దెబ్బతీస్తున్నాయని, అలాంటి ట్రాక్టర్లకు పట్టీలు తప్పనిసరిగా పెట్టుకోవాలని హెచ్చరించారు. కేజీ వీల్స్‌తో రోడ్లపై ప్రయాణిస్తే మొదటిసారి రూ.5 వేల జరిమానా, రెండోసారి రూ.10 వేల జరిమానా విధించడంతో పాటు మూడోసారి కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏడీఏ శ్రీనాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. మీకు కావాలంటే ఇంకా బలమైన లీడ్‌తో (పత్రికలో మొదటి కాలమ్ స్టైల్‌లో) మరో వెర్షన్ కూడా తయారు చేసి ఇవ్వగలను.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 10 అక్షరం న్యూస్;
పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. బొంపల్లి గ్రామానికి చెందిన 30 ఏళ్ల మహిళ తీవ్రమైన కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. పరీక్షలు నిర్వహించగా ఆమె గాల్ బ్లాడర్ నెక్‌లో రాయి (స్టోన్) ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అలాగే మంచిర్యాలకు చెందిన 40 ఏళ్ల వ్యక్తి కూడా కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చారు. పరీక్షల్లో గాల్ బ్లాడర్ నెక్‌లో రాయి మరియు ఇన్ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించారు. మొదట మూడు వారాలు మందులతో చికిత్స ఇచ్చి ఇన్ఫెక్షన్ తగ్గించిన అనంతరం ఇద్దరికీ లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఇక పెద్దపల్లికి చెందిన 33 ఏళ్ల మహిళ తీవ్ర కడుపునొప్పితో ఆసుపత్రికి రావడంతో పరీక్షలు చేయగా గర్భాశయం రెండు భాగాలుగా ఉండటం గుర్తించారు. ఒక భాగంలో గర్భాశయ నాళం (ఫలోపియన్ ట్యూబ్) వద్ద ఎండోమెట్రియోసిస్ వ్యాధి ఉన్నట్లు గుర్తించి చెడిపోయిన భాగాన్ని శస్త్రచికిత్స ద్వారా తొలగించారు. ఈ శస్త్రచికిత్సల్లో లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమరసింహారెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ రామమణి, డాక్టర్ భవాని పాల్గొన్నారు. ఈ వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం సేవలు, 2డీ ఎకో పరీక్షలు, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్ వంటి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో సానిటేషన్, వాష్‌రూమ్ శుభ్రత లేదా ఇతర సేవల విషయంలో ఎవరైనా డబ్బులు అడిగినా వెంటనే నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లేదా సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని సూచించారు. అవసరమైతే ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్‌లో కూడా ఇవ్వవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నందున ఎవరికి లంచం ఇవ్వవద్దని ఆయన స్పష్టం చేశారు.

## రామగుండంలో ఘనంగా సీఐఎస్ఎఫ్ 57వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 10: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) 57వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఎన్టిపిసి రామగుండం కేంద్రంలోని సీఐఎస్ఎఫ్ యూనిట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎన్టీపీసీ కార్యక్రమానికి రామగుండం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ సిబ్బంది పరేడ్ మైదానంలో సంప్రదాయ పరేడ్ నిర్వహించారు. కార్. కమాండెంట్ చంచల్ సర్కార్, డిప్యూటీ కమాండెంట్లు ఎస్.ఏ. రాజు, ఓ.వి.కె.ఎస్. శాస్త్రి ముఖ్య అతిథిని స్వాగతించారు. కార్యక్రమం కోసం పరేడ్ మైదానాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది క్రమశిక్షణతో, సమన్వయంతో నిర్వహించిన పరేడ్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం సిబ్బంది గది ప్రవేశ దళ చర్యల ప్రదర్శన నిర్వహించి తమ ఆపరేషన్ సిద్ధతను, వ్యూహాత్మక నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చందన్ కుమార్ సమంతా ఉత్తమ పరేడ్ కమాండర్ మరియు ఉత్తమ ప్లాటూన్‌కు బహుమతులు అందజేసి వారి ప్రతిభను అభినందించారు. ఈ ఉన్నతాధికారులు, సీఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దేశంలోని ముఖ్య పరిశ్రమల భద్రత కోసం సీఐఎస్ఎఫ్ అందిస్తున్న సేవలను వారు ప్రశంసించారు. సీఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దేశంలోని కీలక సంస్థల రక్షణలో దళం చూపిస్తున్న నిబద్ధత, ధైర్యసాహసం క్రమశిక్షణను ప్రతిబింబించాయి














## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని ఎన్‌టీపీసీ 1వ డివిజన్ మేడిపల్లి గ్రామంలో నిర్మించిన కొత్త ఇల్లు నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి పాల్గొన్నారు. 1వ డివిజన్ కార్పొరేటర్ మేడిపల్లి మల్లేష్ విజయ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నిరుపేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలనలో ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తామని చెప్పారు. లబ్ధిదారులు ప్రభుత్వం మరియు స్థానిక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళా విద్యకు మార్గదర్శకురాలు

- **ఘనంగా సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి**
- **బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్**



పెద్దపల్లి టౌన్ మార్చి10 అక్షరం న్యూస్
మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా, సమాజ సంస్కర్తగా చిరస్థాయిగా నిలిచిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ అన్నారు. మహిళలు చదువుకుంటేనే సమాజాభివృద్ధి జరుగుతుందని సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా ఆమె ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే మహిళ విద్యకు తొలి దీపం వెలిగించిన మహానీయురాలు అని, మహిళలు, దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశేషకృషి చేశారన్నారు. సమాజంలో ఉన్న కుల వివక్ష, బాల్య వివాహాలు, మహిళలపై జరిగే అన్యాయాలపై వ్యతిరేకంగా ఆమె పోరాడారని తెలిపారు. పుణెలో తొలి బాలికల పాఠశాల నెలకొల్పిన మహానీయురాలు అని కొనియాడారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో కోమటిపల్లి రాజేందర్, సదానందం, కొండి దిలీప్, ధనుంజయ్, ఆడిపు సుధాకర్, మిట్టపల్లి శ్రీనివాస్, మాదాసు కృష్ణ శ్రీధర్, అభిలాష్, తరుణ్, రూపేష్ కుమార్ తదితరులున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- **కే.జి.బి.వీ ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్**



కాల్వ శ్రీరాం పూర్/ మార్చి 10/అక్షరం/న్యూస్:
విద్యార్థినులకు మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో కే.జి.బి.వీ ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కేజీబీవీ లోని తరగతి గదులు, డైనింగ్ హాల్ , కిచెన్ ఏరియా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా కేజీబీవీ పరిసరాలను క్లీన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థినులకు అందించే ఆహారం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం అవసరమైన మేర పోషకాలు వచ్చే విధంగా చూడాలని అన్నారు. అంతకు ముందు ఓదెల మండలం కొలనూరు గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా అమలు చేస్తున్న పారిశుధ్య పనులు, ఫైల్ క్లీయరెన్స్ అంశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరన్ని విద్య వైద్య
# వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిదీ

- **ఎమ్మెల్యే మక్కాన్సింగ్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నగరాన్ని విద్య,వైద్య,వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నశీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం శాసన సభ్యులు ఎం .ఎస్. రాజ్ ఠాకూర్ కోరారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళ వారం 19 వ డివిజన్ అల్లూరు,



సంతోష్ నగర్ లో, 38 వ డివిజన్ సీతా నగర్ లో నిర్వహించిన కార్యక్రమాల్లో నగర మేయర్ మహంకాళి స్వామి , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ అరుణ శ్రీ తో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బొందల గడ్డ గా మారిన రామగుండం నగరాన్ని పునర్నిర్మాణం చేసి అద్భుత నగరంగా తీర్చి దిద్దడమే ధ్యేయంగా విమర్శలను లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నామని అన్నారు . ప్రతి ఒక్కరూ ఈ ప్రయత్నంలో తమ వంతు సహకారం అందించాలని కోరారు. రామగుండం నగరానికి మరో రెండు కొత్త భారీ పరిశ్రమలు రానున్న నేపథ్యంలో ఐదు లక్షల జనాభా తో ఒక మహా నగర స్థాయికి చేరుకుంటుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వం , ప్రైవేటు రంగంలో లక్షలాది ఉద్యోగావకాశాలు కల్పించారని అన్నారు. రామగుండం నగరంలో కూడా ఉద్యోగ , ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి అనేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ , ఎ టి సి , పి జి కళాశాల , నర్సింగ్ కళాశాల తో పాటు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పెంపొందిస్తున్నట్లు తెలిపారు. స్వశక్తి మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించడానికి కోట్లాది రూపాయల సబ్సిడీ రుణాలు తమ ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనను ప్రోత్సహించడానికి రామగుండం లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అల్లూరు , సంతోష్ నగర్ లలో డ్రైయిన్ లపై నిర్మించిన అనధికార కట్టడాలను తొలగించి నీళ్ళు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఎన్ టి ఆర్ నగర్ , కళ్యాణ్ నగర్ , సీతా నగర్ ల నుండి ప్రవహిస్తున్న పెద్ద కాలువ శుభ్రంగా తీర్చి దిద్దడంతో పాటు ప్రక్కన రోడ్డు నిర్మించే యోచన కూడా చేస్తున్నామని అన్నారు. అలాగే స్వంత స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు , స్థలం లేని పేద వారికి స్థలంతో పాటు ఇండ్లు కూడా మంజూరు చేస్తామని అన్నారు. సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు కూడా ఇప్పిస్తామని అన్నారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని హాజరైన వారితో నగర మేయర్ మహంకాళి స్వామి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలలో చెత్త వేయడం వలన దోమలు పెరిగి అనేక వ్యాధుల బారిన పడుతున్న విషయం గ్రహించాలని అన్నారు. నగర పాలక సంస్థ స్వచ్ఛ వాహనాలకే చెత్త అందించి సహకరించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సహకరించాలని కోరారు. ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో 800 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చరుగ్గా సాగుతున్నాయని అన్నారు. ప్రజా పాలన






-- ప్రగతి ప్రణాళిక లో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలతో పాటు మునిసిపల్ సేవలకు సంబందిశీచి ఇతర సమస్యలు, పెండింగ్ ఫైళ్ళ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి రామగుండం నగరాన్ని రాష్ట్రంలో ఆదర్శ నగరంగా రూపొందిస్తామని అన్నారు. నగర పాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు.కాగా ఈ సంధర్భంగా మిషన్ భగీరథ




విభాగం ఆధ్వర్యంలో విలీన గ్రామం వెంకట్రావ్ పల్లి కుమార స్వామి నగర్ లో నిర్మించిన ఉపరిత వాటర్ ట్యాంక్ ను మేయర్ మహంకాళి స్వామి తో కలిసి ఎం .ఎల్ .ఎ . ఎం ఎస్. రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. అల్లూరు ,సంతోష్ నగర్ లో కాలువలను పరిశీలించారు . సీతా నగర్ లో చెత్త విభజన , సేకరణ పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య , కార్పొరేటర్లు మారెల్లి సుశీలా రాజి రెడ్డి , నెలకశీటి రాము , బుర్ర శశికళ , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వి రామన్ ,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణ పై స్థానిక ప్రజా ప్రతినిధులకు అవగాహన

- **సీఎస్ కె.రామ కృష్ణ రావు**
- **ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**

పెద్దపల్లి ప్రతినిధి , మార్చి- 10 అక్షరం న్యూస్;

99 రోజుల కార్యాచరణ పై స్థానిక ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని సి ఎస్ కే రామకృష్ణారావు తెలిపారు మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారుఈ సందర్భంగా లిసీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ,లి మార్చ్ 6 నుంచి జూన్ 12 వరకు చేపట్టనున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, ఫైల్ క్లియరెన్స్ జిల్లా లలో బాగా జరుగుతుందని అన్నారు. మార్చి 12న జిల్లా స్థాయిలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎస్ సూచించారు. నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధులు పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో వారి భాగస్వామ్యం కీలకం




కానుందని సీఎస్ తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో 99 రోజుల కార్యాచరణ ఉద్దేశం అందరికీ అర్థమయ్యే విధంగా తెలియజేయాలన్నారు.ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల పై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని అన్నారు. 99 రోజుల కార్యాచరణ 10 థీమ్స్ తో జరుగుతుందని, వీటికి సంబంధించిన శాఖ అధికారులు వచ్చి జిల్లాలో ఎటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయో, అందులో ప్రజా ప్రతినిధులు పోషించాల్సిన పాత్ర గురించి స్పష్టంగా సమాచారం అందించాలన్నారు.99 రోజుల కార్యాచరణ లో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్ , వార్డు సభ్యులు, పోషించాల్సిన పాత్ర గురించి స్పష్టంగా వివరిస్తూ తెలుగులో ట్రైనింగ్ మేటిరియల్ జిల్లాలకు పంపామని అన్నారు. నగరాభివృద్ధి క్రింద తెలంగాణ ప్రభుత్వం 1400 కోట్ల రూపాయలు , టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 2600 కోట్ల రూపాయలు అర్బన్ లోకల్ బాడీస్ కు మౌలిక వసతుల కల్పన పనుల నిమిత్తం అందించిందని అన్నారు.పట్టణికరణ పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనమైన గ్రామాల మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేకంగా నిధులు అందించామని అన్నారు. అమృత్ 2.0 క్రింద గత సంవత్సరం మంచి పురోగతి సాధించినట్లు, ఈ పనులు త్వరగా పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ ప్రణాళిక ప్రతి మున్సిపాలిటీ తయారు చేసుకోవాలని, సీఎం ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ కార్పొరేటర్లకు గుర్తింపు కార్డులు అందించాలన్నారు.ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి సంబంధించి అవసరమైన అన్ని లాజిస్టిక్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మీడియా లో మంచి కవరేజి రావాలని, శిక్షణ కార్యక్రమం ఇంటారాక్టివ్ గా ఉండాలన్నారు. ప్రతి శాఖ నుంచి మంచి స్పీకర్లు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాల గురించి స్పష్టంగా వివరించాలని సీఎస్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## జనగామలో ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన ఆరవ డివిజన్ కార్పొరేటర్ శ్యామని



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ లో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో మంగళవారం ఉచిత మెడికల్ క్యాంపు ను ఆరవ డివిజన్ జనగామ కార్పొరేటర్ ఆవుల తోకల శ్యామనిరమేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 99 రోజుల ప్రజా-పాలన ప్రగతి-ప్రణాళికలో భాగంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరంలో ప్రజలకు సంబంధించిన అనేక అనారోగ్య సమస్య లను పరిశీలించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక డాక్టర్ లను పంపించడం శుభ పరిణామం అని, దీని వల్ల ప్రజారోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ క్యాంప్‌లో వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులైన గైనకాలజిస్ట్ మహిళల ఆరోగ్య సమస్యల కోసం, పిల్లల వైద్య సేవల కోసం పీడియాట్రిక్, కంటి ఆరోగ్యానికి సంబంధించి ఆప్తమాలజిస్ట్, ఎముకలు మరియు కీళ్ల సమస్యల కోసం ఆర్థోపెడిక్ డాక్టర్, దంత సమస్యల కోసం డెంటిస్ట్ డాక్టర్, సాధారణ ఆరోగ్య సమస్యల కోసం ప్రత్యేక డాక్టర్ లు వచ్చి పేషేంట్లను పరిశీలించి అవసరమైన మెడిసిన్ లను హాస్పిటల్ పారామెడికల్ సిబ్బంది అందజేశారని ఆమె పేర్కొన్నారు. పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఒకే చోట ఇన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులను ఉచిత మెడికల్ క్యాంపు కు పంపడం ద్వారా ప్రజలకు మెరుగైన ఉచిత చికిత్స లభిస్తుందని ఆమె అన్నారు. ముఖ్యంగా 'ప్రజా-పాలన' లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం నేరుగా ప్రజల వద్దకు వైద్య సేవలను తీసుకువెళ్లడం అభినందనీయమని ఆమె అన్నారు. ఇంకా ఈ మెడికల్ క్యాంపు లో నిపుణులైన వైద్యులతో పాటు వైద్య సిబ్బంది పాల్గొని సేవలు అందించారు.

## 13న జాబ్ మేళా నిర్వహణ

- **జిల్లా ఉపాధి కల్పనాధికారి వై.తిరుపతిరావు**

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -10 అక్షరం న్యూస్;

జిల్లాలోని నిరుద్యోగ యువతీ ,యువకులకు కరీంనగర్ లోని డాక్టర్. రెడ్డీస్ ఫౌండేషన్ లో ఉద్యోగ అవకాశాలకై ఉచిత భోజన వసతితో కూడిన 3నెలల శిక్షణ, వెంటనే ఉపాధి కల్పించుటకు మార్చి 10 మంగళవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి వై.తిరుపతిరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు కరీంనగర్ లోని డాక్టర్. రెడ్డీస్ ఫౌండేషన్ లో ఉద్యోగ అవకాశాలకై ఉచిత భోజన వసతితో కుడినా 3 నెలల శిక్షణతో ఉపాధి అవకాశాలూ, సోలార్ ప్యానెల్స్ ఇన్స్టాలేషన్ ,ఇంగ్లీష్ కమ్యూనికేషన్ సాఫ్ట్ స్కిల్ కంప్యూటర్, ఇంటర్వ్యూ, స్కిల్ శిక్షణ కల్పిస్తున్నామని అన్నారు.డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సంస్థలో 20 పోస్టులు ఖాళీగా ఉన్నాయి డిప్లమా, బిటెక్, ఎలక్ట్రికల్ మెకానికల్ ఆపై విద్యార్హత సాధించిన వారు అర్హులని ,వయస్సు 18 సంవత్సరాలు నుండి 28 సంవత్సరాల లోపు ఉండాలని సూచించారు.ఆసక్తి ఉన్నవారు మార్చి 13న ఉదయం 11 గంటల కు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడి మృతి



జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ), మార్చి 10:

తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన రఘునాథపల్లిలో మంగళవారం జరిగింది. రఘునాథపల్లికి చెందిన తాళ్లపల్లి రవి(50) అనే గీత కార్మికుడు సోమవారం సాయంత్రం తాటి చెట్టు పైనుండి కల్లు తీసి దిగుతున్న క్రమంలో జారీ కింద పడగా గాయాలయ్యాయి. హైదరాబాదులో చికిత్స పొం దుతూ మంగళవారం మృతి చెందాడు.

## జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ కొత్త కార్యవర్గంపై ఏకాభిప్రాయం.. సద్దుమణిగిన వివాదం

జ్యోతి నగర్, మార్చి 10 (అక్షరం న్యూస్):

ఎన్టిపిసి ఉద్యోగుల జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ ఎన్నికలపై నెలకొన్న వివాదానికి చివరికి పరిష్కారం లభించింది. మొదటగా ఫిబ్రవరి 28న జరగాల్సిన క్లబ్ ఎన్నికలు యూనియన్ల అభ్యంతరాల కారణంగా వాయిదా పడ్డాయి. నామినేషన్ల ఉపసంహరణ గడువు సమయంలో అధికారులు కూడా కీలక పదవులకు నామినేషన్లు వేయడం పై యూనియన్లు అభ్యంతరం వ్యక్తం చేశాయి.గుర్తింపు యూనియన్ బీఎంఎస్ మరియు రెండవ గుర్తింపు యూనియన్ ఐఎన్టీయూసీ ఎన్నికలను బహిష్కరిస్తూ లేఖలు సమర్పించాయి. ఈ నేపథ్యంలో ఎన్టిపిసి యాజమాన్యం చొరవ తీసుకుని ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఇరు వర్గాలతో చర్చలు జరిపింది. అనంతరం పరస్పర అవగాహనతో ఎన్నికలు నిర్వహించకుండా నామినేషన్ పద్ధతిలోనే కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఒప్పందం ప్రకారం ఈసారి ముఖ్యమైన జనరల్ సెక్రటరీ పదవి గుర్తింపు యూనియన్ బీఎంఎస్‌కు దక్కనుంది. ఉపాధ్యక్ష పదవి అధికారుల సంఘానికి, జాయింట్ సెక్రటరీ పదవి ఐఎన్టీయూసీకి ఇవ్వనున్నారు. వచ్చే ఏడాది మాత్రం జనరల్ సెక్రటరీ పదవి ఐఎన్టీయూసీకి, ఉపాధ్యక్ష పదవి అధికారుల సంఘానికి, జాయింట్ సెక్రటరీ పదవి బీఎంఎస్‌కు ఇవ్వాలని పరస్పర అవగాహన కుదిరింది.యూనియన్లు సూచించే పేర్ల ఆధారంగా కొత్త కమిటీని రూపొందించనున్నారు. ఈ నెల 15వ తేదీ లోపు కొత్త కార్యవర్గం బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. కాగా బీఎంఎస్ నుంచి ఈసారి జనరల్ సెక్రటరీగా రంజిత్ ఎంపికయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.క్రీడలు, ఇండోర్ గేమ్స్ పట్ల ఆసక్తి ఉన్న నాయకత్వం క్లబ్‌ను చురుకుగా నిర్వహించి ఉద్యోగులకు మరింత ఉత్సాహం కలిగించాలని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 10:
రైతులకు రెండు పంటలకు సరిపడ సాగు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు అన్నారు. గతంలో స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతు లకు ఇచ్చిన హామీ మేరకు మండలంలోని మేకలగట్టు, మండేలగూడెం, మంగలిబండతండా, ఆంధ్రతండా, పొట్టిగుబ్బడితం డా, ఖిలాషాపూర్, ఇబ్రహీంపూర్, మాదారం గ్రామాలలోని రైతులకు రెండు పంటలకు సరిపడ సాగు నీరు అందించడానికి బొమ్మకూరు రిజర్వాయర్ మెయిన్ కాలువ ద్వారా సాగు నీరును జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు మం గళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగానే రైతులకు సాగు నీరు అందించడంతో పాటు వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడం, సన్న వరి ధాన్యానికి క్వింటాళుకు రూ.500 బోనస్ చెల్లిండం, సబ్సిడిపై విత్తనాలు, ఎరువులు అందించడం తదితర పథకాలను ప్రభుత్వం విజయ వంతంగా అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, జిల్లా య వజన కాంగ్రెస్ అద్యక్షుడు బొనాసి క్రాంతికుమార్, కోళ్ల రవి. గాదె మహేందర్ రెడ్డి, నామాల బుచ్చయ్య. కె.బాల్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హమాలి మహా గర్జన”ను విజయవంతం చేయండి -

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- మున్సిపల్ చైర్మన్ మల్లన్న తో కలిసి మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లి టౌన్ మార్చి 10 అక్షరం న్యూస్
తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 15న హనుమకొండలో నిర్వహించనున్న “హమాలి మహా గర్జన” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్న తో కలిసి మంగళవారం మహా సభల పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కా నిండని కాయ కష్టం చేసే హమాలీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హమాలి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు సంక్షేమం కోసం ఈ మహా గర్జన కార్యక్రమం ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు అయితే ప్రభుత్వం నుంచి అందుకు తగిన నిధులు సమకూర్చినట్లయితే హమాలీల కుటుంబాలకు ఆసరాగా ఉంటుందని,హమాలీలకు తగిన వేతనాలు, భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.హమాలి కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపడాలంటే కార్మికులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. మార్చ్ 15వ తేదీన పెద్దపల్లి జిల్లాలోని హమాలి కార్మికులు, యూనియన్ లకు, పార్టీలకు అతీతంగా హమాలీ పని చేసే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా హనుమకొండ పట్టణంలోని కాళోజి కళాక్షేత్రం హయగ్రీవ చారి గ్రౌండ్ కు తరలి వెళ్లి హమాలి మహా గర్జన కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నేడి వెంకట్ రెడ్డి, సంఘం లీగల్ అడ్వైజర్, కార్మిక నాయకులు, ఏ జి పి, ఉప్పు రాజన్న, జిల్లా బాధ్యులు జంగా సంపత్ యాదవ్, కొమ్ము భూమయ్య, కొలిపాక సదయ్య, శంకర్, ప్రభాకర్ హమాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్కలపల్లి గేట్ జీపీలో నీటి సమస్యపై అధికారుల పరిశీలన



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో కొత్తగా విలీనమైన 21వ డివిజన్ పరిధిలోని ఎల్కలపల్లి గేట్ జీపీ ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్యపై కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ సంబంధిత అధికారులకు సమాచారం అందించారు.దీంతో మంగళవారం డీఈ జగదీష్, ఏఈ మిర్, సూపర్వైజర్ శశి ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో కొత్తగా వాటర్ లైన్ నిర్మించాలని నిర్ణయించారు. ప్రస్తుతం వాటర్ లైన్ పనులు టెండర్ దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయ్యిన వెంటనే పనులు ప్రారంభించి త్వరలోనే తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సాయి, మాజీ వార్డ్ సభ్యుడు బొట్ల స్వామి, గౌస్, రవి, వాటర్ లైన్మన్ తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఆర్.ఓ కార్యాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందాలి...

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

కాల్వ శ్రీరాం పూర్/ మార్చి 10 / అక్షరం న్యూస్: నూతనంగా ప్రారంభించిన మండల రెవెన్యూ అధికారి కార్యాలయం ద్వారా మండల ప్రజలకు మెరుగైన సేవలు వేగవంతంగా అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 75 లక్షల రూపాయల గ్రాంట్ నిధులతో నూతనంగా నిర్మించిన మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఎం.ఆర్.ఓ కార్యాలయ నిర్మాణం చాలా రోజులుగా పెండింగ్ లో ఉందని, 75 లక్షల రూపాయలతో అన్ని వసతులతో కూడిన నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. నూతన కార్యాలయం నుంచి ప్రజలకు మెరుగైన సేవలు అందాలని, వారి సమస్యలు సత్వరపు పరిష్కారం అయ్యే దిశగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.

రెవెన్యూ గ్రామాలను క్లస్టర్ గా విభజించి ప్రతి క్లస్టర్ కు గ్రామ పరిపాలన అధికారి నియమించామని తెలిపారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత డిస్పోజ్ చేయాల్సి ఉంటుందని , ప్రతి దరఖాస్తు వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, ప్రజలకు సేవలు అందించే రెవెన్యూ శాఖకు మండలంలో మంచి కార్యాలయం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తున్నట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంపు ,నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్



సిలిండర్ సరఫరా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద రైతులకు ఉన్న భూ హక్కుల సంరక్షణ కోసం భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు, ఎంపిడిఓ రామ్మోహన్ చారి,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 21వ డివిజన్లో స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన

జ్యోతి నగర్ ఎన్టిపిసి, మార్చి 10: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లక్ష్మీపురం లో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ సూచనల మేరకు, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, మేయర్ మహంకాళి స్వామి ఆదేశాలతో 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.జడ్పీహెచ్ఎస్ ఫర్టిలైజర్ సిటీ ఎలకలపల్లి పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అపరిశుభ్రత వల్ల వ్యాపించే





డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల గురించి వివరించి, వ్యక్తిగత మరియు సామూహిక పరిశుభ్రతను పాటించాలని సూచించారు.ఇక తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకే ఇవ్వాలని, రోడ్లు, కాలువలు లేదా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ స్వయంగా అక్కడ ఉన్న చెత్తను సేకరించి చెత్త బుట్టలో వేసి, తడి-పొడి చెత్త వేరు చేసే వ్యానులో వేయడం ద్వారా పరిశుభ్రతపై సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ మోతుకు సాయి, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు ఆడెపు శ్రీనివాస్, మెప్మా సిబ్బంది అన్న సూర్య, సరోజన, స్నేహలత, జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల బృందం మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేయర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం నియోజకవర్గం రామగుండం మసీద్ టర్నింగ్ జమ మజీద్‌లో పవిత్ర రంజాన్ నెల సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొని మసీదులో ప్రార్థనలు నిర్వహించారు. ఈ





సందర్భంగా ప్రతి ఒక్క ముస్లిం సోదర, సోదరీమణులకు శాంతి, సౌఖ్యాలు కలగాలని, సమాజంలో సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ అల్లాను ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతిపల్లి ఎల్లయ్య కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు మజీద్ పెద్దలు తదితరులున్నారు

## డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ఈగల్ ఫోర్స్ డిఎస్పి

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 10:
డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయమని, డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని ఈగల్ ఫోర్స్ డిఎస్పి టి.శివన్నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యాచరణలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు మం






డలంలోని కంచనపల్లి. ఖిలాషాపూర్, కోమల్ల గ్రామాలలో మంగళవారం పిల్లల భద్రత-డ్రగ్స్ కు అడ్డుకట్టపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నివారణకు అందరు కృషి చేయాలని కోరుతూ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగల్ ఫోర్స్ డిఎస్పి శివన్నాయుడు మాట్లాడుతూ డ్రగ్స్ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని, డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరు నడుం బిగించి, పిల్లలు డ్రగ్స్ బారినపడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. కార్యక్రమంలో రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, తహసీల్దార్ ఫణికిషోర్, సర్పంచ్ లు బొల్లం ఉమారాణి, అబ్రహం, శాగ కవిత, వల్లాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...

# మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే సత్యం,ఇంచార్జి వొడితల ప్రణవ్..

- అట్టహాసంగా మున్సిపల్ చైర్మన్ పదవి స్వీకరణ కార్యక్రమం.
- దశాబ్దాల తర్వాత హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం సంతోషం.ప్రణవ్ ను అభినందిస్తున్న.
- ఎన్నికల వరకే రాజకీయం,తర్వాత అభివృద్దే మా ధ్యేయం.
- అంబేద్కర్ చౌక్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ..
- హాజరైన మంత్రి పొన్నం,చొప్పదండి ఎమ్మెల్యే సత్యం,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్.
- భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు.

కరీంనగర్/హుజురాబాద్/మార్చి 10/అక్షరం న్యూస్:

హుజూరాబాద్ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఈ ప్రాంత అభివృద్ధికి తామంతా కట్టుబడి ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంగళవారం రోజున హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని పదవి బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి మంత్రి పొన్నం, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. వారు మధ్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు రాజేశ్వర్ రావు,జగ్ జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కొన్నేళ్ళ నుండి హుజురాబాద్ ప్రాంతంతో మంచి సంబంధాలు కలిగిన పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంతానికి పెద్దన్న పాత్ర పోషించాలని ఎంపీగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని,అటు హుస్నాబాద్ ఇటు హుజురాబాద్ ను రెండు కళ్లతో చూస్తూ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.డిసీసీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హయంలో హుజురాబాద్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేశామని ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ లో పార్టీలకు అతీతంగా హుజూరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయం సొంతం చేసుకుంటుందని నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు.అనంతరం పొన్నం మాట్లాడుతూ హుజురాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్ సహకరిస్తామని తన మాటగా ప్రత్యేకంగా చెప్పారని, ఎన్నికల వరకే రాజకీయాలని,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని పిలుపునిచ్చారు. హుజూరాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం 300 కోట్ల ప్రతిపాదనలు ఇచ్చారని,ఎంపీ సహకారంతో అభివృద్ధి చేస్తామని,మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం దోహదం చేస్తోందని అన్నారు.సీఎం రేవంత్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఒక్కో హామీని నెరవేరుస్తున్నాం అన్నారు.హుజూరాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని,పర్యావరణం పచ్చదనంగా ఉంటేనే మానవ మనుగడ బాగుంటుందన్నారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపులను ప్రభుత్వం పక్షాన ఏర్పాటు చేస్తున్నామని,ప్రజలంతా అన్ని రకాల టెస్టులు చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని అన్నారు.వాహనాలు నడిపేప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించి అందరూ సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్,మున్సిపల్ కమిషనర్ అహ్మద్ సయ్యద్,మున్సిపల్ అధికారులు,30 వార్డులు కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.






# పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం

- పదవ తరగతి దశ విద్యార్థుల జీవితానికి ఒక కీలక మలుపు దిశ
- మండల విద్యాధికారి మండల మంతెన హేమలత
- ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు

కరీంనగర్/జమ్మికుంట/మార్చ్ 10/అక్షరం న్యూస్:

జమ్మికుంట స్టేషన్ (బాలురు) ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 10వ తరగతి విద్యార్థులతో 9వ తరగతి విద్యార్థులకు ఉన్న తీపి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు పంచుకొని ఆనందాలు వ్యక్తం చేశారు. ఈ వీడ్కోలు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాదం సురేష్ బాబు మాట్లాడుతూపదవ తరగతి దశ జీవితానికి ఒక కీలక మలుపు దశ అని విద్యార్థులకు హితోపదేశం చేశారు. మార్చి 14 నుండి జరుగబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు అందరూ హాజరై వంద శాతం ఉత్తీర్ణత కావాలని, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్ఠితలు తీసుకురావాలని సూచించారు. ఇట్టి వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక జమ్మికుంట మండల ఇన్ చార్జి విద్యా శాఖ అధికారిణి మంథని హేమలత హాజరై విద్యార్థులు అందరూ తాము ఎంచుకున్న రంగంలో ఆరితేరి తమ జీవితానికి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు.అదేవిధంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య తోనే సత్ప్రవర్తన అలవరుచుకొని జీవితాన్ని ఆనందమయంగా గడపాలని సూచించారు. తదనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, భోధనేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# యువత అన్ని రంగాల్లో ముందుండాలి


- చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.

జమ్మికుంట 16 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కొలుగురి సురంజన్

కరీంనగర్/జమ్మికుంట/మార్చి 10/అక్షరం న్యూస్:

యువత అన్ని రంగాల్లో ముందుండాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని జమ్మికుంట 16వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కొలుగూరి సురంజన్ అన్నారు. 16వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ సురంజన్ మాట్లాడుతూ కాలనీలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీ జాతి ముందంజలో ఉండి అన్ని వర్గాలలో పోటీ తత్వం ఉండాలననే కోరికతో చెడు అలవాట్లు చేసుకొని విచ్ఛిన్నం అవుతున్న యువత జీవితాలను మార్చే దిశలో ఒక ప్రయత్నంగా నూతనంగా ఎస్సీ కమిటీని ఏర్పాటు చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ సురంజన్ ను సన్మానం నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షులు:– రామ్ రాజబాబు గౌరవ సలహాదారులు:– శనిగరపు సంపత్,పారశీదుల వీరభద్రయ్య, బంద సారయ్య,సముద్రాల సంపత్,పోగుల పోచయ్య, మారేపల్లి పోశెట్టి ఉపాధ్యక్షులు:– ఎలకపల్లి రాజేష్, మారేపల్లి యాదగిరి, మిడిదొడ్డి శంకర్, బోడికల మల్లయ్య,శనిగరపు రవి ప్రధాన కార్యదర్శి:– వీర్ల రాజేష్ కోశాధికారి :– బొడికల రాజు అధికార ప్రతినిధి:– పుల్లూరి ప్రశాంత్ సంయుక్త కార్యదర్శి :–తిప్పారపు రాజనర్సింహ సహాయ కార్యదర్శి:– మారెపల్లి కార్తీక్, ఎనగందుల శంకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్:– చేన్నమల్ల మహర్షి, బోడికల నరేందర్ ముఖ్య కార్యవర్గ సభ్యులు మారేపల్లి రవి, సుంకిత కిషన్, నాగండ్ల ప్రసాద్, కొత్తూరి సమ్మయ్య, దాసరపు వీరస్వామి, మాట్ల చందు, మారేపల్లి పోచయ్య, ఆరేపల్లి కరుణాకర్, మారేపల్లి శ్రీనివాస్, ఆరేపల్లి సురేష్, చిలువేరు ప్రసాద్, మారేపల్లి ఏలియా, రాసపల్లి వెంకటేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం గొప్ప సంఘసంస్కర్త భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కమిటీ సభ్యులు ఐదు నిమిషాలు మౌనం పాటించి వారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో రమేష్, సుమన్, రాజు, కుమార్, అరుణ్,సంపత్, సాయి ప్రేమ్, తిరుపతి, రాజయ్య, సలీం, శ్రావణ్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.





## వెల్ది మోడల్ స్కూల్ విద్యార్థినులకు ప్రథమ బహుమతి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 10:

జనగామ జిల్లా కేంద్రంలో అమెరికన్ ఇండియన్ పౌండేషన్ వారు నిర్వహించిన వార్షిక రోబోటిక్స్, ఏఐ, ఎంఎల్(షేర్–అవుట్ ఈవెంట్) ప్రదర్శనలో మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి ప్రథమ బహుమతిని అందుకున్నారు. మోడల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న అరూరి సాక్షిత, రాసమల్ల శాలిని అనే ఇద్దరు విద్యార్థినులు రూపొందించిన 'రూరల్ బస్సు అరైవల్ ఏఐ ఎస్ఆర్, విలేజ్ బస్సు 'అలర్ట్' అనే వినూత్న ప్రాజెక్టుకు ఈ గౌరవం దక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో బస్సు రాకను ముందే గుర్తించే ఈ ఏఐ సాం కేతికత అందరిని ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయ బృందం ద్వావత సౌజన్య ప్రియ, పోరిక పార్వతి, మల్లం శ్రీధర్. కట్టా రాజు, కొడిపాక వసంత మాధురి విద్యార్థినులకు తగిన మార్గదర్శకత్వం వహించి ప్రోత్సహించారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన సాక్షిత. శాలినితో పాటు వారికి వెన్నుముకగా నిలిచిన సైన్స్ ఉపాధ్యాయ బృందాన్ని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

## అక్షరజ్యోతి సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

- మహిళా విద్యకు ఆద్యురాలు
- దుర్గం ప్రమీల నగేశ్



జ్యోతి నగర్ ఎన్‌టీపీసీ, మార్చి 10: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారతదేశ సామాజిక చరిత్రలో అక్షరజ్యోతిగా నిలిచిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ మరియు సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేశ్ పేర్కొన్నారు. మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో స్థానిక అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దుర్గం ప్రమీల నగేశ్ మాట్లాడుతూ మహిళా విద్యకు పునాది వేసి సమాజంలో మార్పు తీసుకొచ్చిన గొప్ప సంస్కర్తగా సావిత్రిబాయి పూలే నిలిచారని అన్నారు. అణగారిన వర్గాలు, మహిళలకు విద్య హక్కు కల్పించేందుకు ఆమె చేసిన కృషి అపారమని తెలిపారు. సమాజంలో ఉన్న కులవివక్ష, మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఆమె నిరంతరం పోరాడారని పేర్కొన్నారు.తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి బాలికల విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి పుణెలో తొలి బాలికల పాఠశాలను స్థాపించి మహిళా విద్యకు మార్గం చూపారని అన్నారు. మహిళలు విద్యావంతులు అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని సావిత్రిబాయి పూలే చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, శాంతికుమార్, గూడూరు లవన్ కుమార్, గన్న మహేష్, బెక్కం నిఖిల్ సాయి, రామటెంకి విశ్వనాథ ప్రతాప్, దుర్గం వెంకటనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన కౌన్సిలర్ పొనగంటి విష్ణువర్ధన్



కరీంనగర్/జమ్మికుంట/మార్చి 10/అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, శాఖ రోడ్డు భవనాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి మల్లయ్య, పట్టణ 11వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విష్ణువర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. అనంతరం నూతనంగా జమ్మికుంట కౌన్సిలర్ గా ఎన్నికైన విష్ణువర్ధన్ మంత్రి పొన్నం పభాకర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల ప్రవీణ్, మహేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

- ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భానుప్రియ.




భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం /మార్చ్ 10/ అక్షరం న్యూస్ –:

దేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త మాతా సావిత్రిబాయి పూలే అని ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,న్యాయవాది సుంకర భానుప్రియ అన్నారు. మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని కొత్తగూడెం న్యాయవాదుల లైబ్రరీ హాల్ నందు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆమె మాట్లాడుతూ కుల,మత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే లక్ష్యలు,ఆశయాల్ని అచరించాలనుకునే ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలని,దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేనని చాటి చెప్పాలన్నారు.నేటి యువతి, యువకులు ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, యెర్రా కామేష్, మల్లెల ఉష రాణి, అడపాల పార్వతీ, నీలవేణి, గోపీకృష్ణ, ఎర్రపాటి కృష్ణ, మారపాక రమేష్, నాగస్రవంతి, శ్వేత, స్వప్న, సంధ్యారాణి, పద్మకల, బేబీ షామిలి, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన...

- తిప్పనపల్లిలో రాజ్ మహమ్మద్, జాన్ బీ ట్రస్టు ఆధ్వర్యంలో శిబిరం...



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 10 / అక్షరం న్యూస్ – :

రాజ్ మహమ్మద్ జాన్ బీ ట్రస్ట్ ప్రెసిడెంట్ పాషా జునేద్ ఆధ్వర్యంలో సర్పంచ్ దరావత్ రామారావు సహకారంతో ముఖ్యఅతిథిగా ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ ఫాతిమా, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాజ్ మహమ్మద్ జాన్బీ ట్రస్ట్ ద్వారా చాలా గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, తిప్పనపల్లి గ్రామము నందు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రానున్న కాలంలో ఇంకా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. మొన్న మహమ్మద్ నగర్ లో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో అందులో భాగంగా (6) ఆరుగురికి కంటి ఉచితంగాఆపరేషన్ చేయించే విధంగా ఖమ్మం హాస్పిటల్ లో ఏర్పాట్ చేయడం జరగింది.వారికి కంటి ఆపరేషన్ చేయించిమహమ్మద్ నగర్ కు తిరిగిపంపించడం జరగింది.ప్రజలు రాజ్ మహమ్మద్ జాన్ బీ ట్రస్ట్ ద్వారా నిర్వహించిన అన్ని కార్యక్రమాలు వారికి ఎంతో ఉపయోగపడ్డాయని వారు మనస్ఫూర్తిగా దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దరావత్ రామారావు, ఉప సర్పంచ్ ఎస్డి అజ్గర్, సెక్రటరీ శివ, జాకీర్ హుస్సేన్, మచ్చ కుమార్, రాజు, గోరీమియా, ముస్తఫా, డేవిడ్ రాజు, ఈశ్వర్, మ్యాక్సీ విజన్ సిబ్బంది డాక్టర్ దేవేందర్ కండే, శ్రీకాంత్ తాళ్లూరి, ఖాజా పాషా స్టాఫ్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో బిజెపి ప్రశిక్షణ మహాభియాన్



శంకరపట్నం/కరీంనగర్/మార్చి 10/అక్షరం న్యూస్ :-

శంకరపట్నం మండల కేంద్రంలో గల లక్ష్మీప్రసన్న గార్డెన్ లో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా శంకరపట్నం, మానకొండూర్, తిమ్మాపూర్ మండలాల బిజెపి ముఖ్య కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి సారధ్యంలో దేశం ప్రపంచ దేశాలకు దీక్షిత్ గా మారిందని బిజెపి అంటే ధర్మానికి న్యాయానికి క్రమశిక్షణకు మారుపేరని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 24 గంటలు శిక్షణలో భాగంగా పలువురు వక్తలు హాజరై బిజెపి చరిత్ర – వికాసం, సైద్ధాంతిక భూమిక,మన కార్యపద్ధతి,కార్య విస్తరణ, బూత్ నిర్వహణ మరియు మన్ కీ బాత్,అంత్యోదయ ద్వారా సంతృప్తత,సోషల్ మీడియా మరియు సిరి వంటి అంశములపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మాడ వెంకట్ రెడ్డి, రంగు భాస్కరచారి,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి అలివేలు సమ్మిరెడ్డి,నాంపెల్లి శ్రీనివాస్, దండు కొమురయ్య,బిజెపి మండల అధ్యక్షులు ఎనుగుల అనిల్, కంది రాజిరెడ్డి, సుగుర్తి జగదీశ్వర చారి, పలు గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ మోర్చాల బాద్యులు, శక్తికేంద్రం ఇంచార్జులు, బుతుస్థాయి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

- మేయర్ మూడ్ గణేష్
- స్వయంగా డ్రైన్ పూడిక తీసిన మేయర్.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/మార్చ్ 10/ అక్షరం న్యూస్ –:

కొత్తగూడెం కార్పొరేషన్ లో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించి పరిష్కరించాలని కొత్తగూడెం కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్ ఆదేశించారు.మంగళవారం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 35, 40, 44, 47 డివిజన్లలో డిప్యూటీ



మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పోరేటర్లు వీశంశెట్టి విశ్వేశ్వరరావు, అడుసుమిల్లి సాయిబాబా, నామా కీర్తి, గుర్రం వెంకటేశ్వర్లుతో కలిసి విస్తృతంగా పర్యటించారు. 44వ డివిజన్లోని శ్రీనగర్ కాలనీ, గాంధీనగర్ ప్రాంతాలతో పాటు 35వ డివిజన్లోని ఇందిరా ప్రియదర్శిని కాలనీ, జ్యోతినగర్ ప్రాంతాల్లో ఆయన ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైన్ వ్యవస్థను పరిశీలించడంతో పాటు స్వయంగా డ్రైవ్ పూడికను తీశారు. అదేవిధంగా మేడికుంట చెరువును కూడా పరిశీలించారు. 44, 39 డివిజన్ల మధ్యలో ఉన్న పెద్ద డ్రైనేజీ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన ప్రజలు కాలువలు దాటుతూ నడవాల్సిన పరిస్థితి ఉందని గమనించిన అయన వర్షాలు, వరదల సమయంలో నీరు నిలిచి ఇళ్లలోకి చేరుతుందని స్థానికులు తెలపడంతో సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత శాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ





సందర్భంగా ఆయా డివిజన్లలో ఆయనకు పాలువాలు కప్పి పూల దండలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరాటి ప్రసాద్, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, అన్నవరపు వెంకటేశ్వర్లు, వీశంశెట్టి పద్మజ, గొర్ల నరేష్, కొమ్మవరపు ఆదామ్, నవీన్, నామా పండు, యాకయ్య, గౌతమి కృష్ణ, కిన్నెర శ్రీను, ఆగరెడ్డి వెంకట్రెడ్డి, గూడపాటి నర్సింహారావు, నారపోగు రామయ్య, వెంకన్న, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి' చెప్పారంటే.. చేసినట్లే...

- భూదాన్ నిర్వాసితుల కన్నీరు తుడిచేందుకు సిద్ధమైన మంత్రులు.. రేపే పట్టాల పంపిణీ..
- ఇచ్చిన గడువు కంటే నాలుగు రోజుల ముందే 'వెలుగుమట్ల' బాధితులకు విముక్తి..
- 311 మందికి పట్టా ఇందిరమ్మ ఇల్లు.. మరో 101 మందికి ఇంటి నిర్మాణ పత్రాలు



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ మార్చి /10 అక్షరం న్యూస్ –:

"మార్చి 15లోపు మీకు పట్టాలిస్తాం.. అండగా ఉంటాం" అని వెలుగుమట్ల నిర్వాసితులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన హామీ అక్షర సత్యం కాబోతోంది. మాట ఇస్తే మడమ తిప్పని నేతగా పేరున్న ఆయన, తాను విధించుకున్న గడువు కంటే నాలుగు రోజుల ముందే బాధితుల కష్టాలను తీర్చేందుకు సిద్ధమయ్యారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు ఖమ్మం ఐడీఓసీ వేదికగా భూదాన్ నిర్వాసితుల కళ్లలో ఆనందాన్ని నింపేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

### మాట ఇచ్చారు.. ముందే నెరవేరుస్తున్నారు.

దళారుల ఉచ్చులో చిక్కి, గూడు కోల్పోయి, చీకట్లో మగ్గుతున్న వెలుగుమట్ల బాధితుల సమస్యను మంత్రి పొంగులేటి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇటీవల జరిగిన ముఖాముఖిలో వారి గోడును విని చలించిపోయిన ఆయన, వెనువెంటనే అధికారులను రంగంలోకి దింపారు. రాజకీయాలకు తావులేకుండా, అత్యంత పారదర్శకమైన సర్వేను పూర్తి చేయించి, నిజమైన నిరుపేదలను గుర్తించారు. బుధవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి లబ్ధిదారులకు స్వయంగా మంజూరు పత్రాలను అందజేయనున్నారు.

### ఒకే వేదికపై రెట్టింపు ప్రయోజనం..

మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో బాధితులకు కేవలం స్థలమే కాకుండా, ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం కూడా మంజూరైంది. ఈ ప్రక్రియలో భాగంగా ?311 మందికి ఇంటి స్థలం లేని వారికి 'పట్టా'తో పాటు 'ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం' ఇస్తారు. ?101 మందికి ఇప్పటికే స్థలం ఉన్న వారికి నేరుగా 'ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం' అందజేస్తారు. మొత్తంగా 412 కుటుంబాలకు రేపటితో శాశ్వత గృహ యోగం కలగబోతోంది.

### దళారీ వ్యవస్థకు చెక్.. పేదలకు అండ..

పేదల రక్తం తాగే దళారీ వ్యవస్థపై మంత్రి పొంగులేటి ఉక్కుపాదం మోపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, లంచాలకు తావులేకుండా నేరుగా మంత్రులే బాధితుల చేతికి పట్టాలు ఇస్తుండటం జిల్లా చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఇచ్చిన మాట కంటే ముందే బాధితులకు న్యాయం చేస్తుండటంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# నిరుపయోగంగా బాల వికాస్ వాటర్ ప్లాంట్

- లక్షలు వెచ్చించి లక్షణంగా వదిలేసి.
- పల్లె ప్రజలకు అందని సురక్షిత నీరు.
- తాగునీటికి తిప్పలు.



శంకరపట్నం /కరీంనగర్ /మార్చి 10/అక్షరం న్యూస్ :-

గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలన్న లక్ష్యంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన బాల వికాస్ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా మారింది.శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో ఆగస్టు 2023 లో బాల వికాస్ వాటర్ ప్లాంటులను గ్రామ ప్రజల సమన్వయంతో ఏర్పాటు చేశారు. నాటి నుంచి కొంత కాలం వాడుక లో ఉన్న బాలవికాస్ వాటర్ ప్లాంట్లు కాలక్రమేణా నిరుపయోగంగా మారింది. గ్రామ ప్రజలకు శుద్ధిజలం కరువైంది. బాలవికాస్ యజమాన్యానికి, వాటర్ ప్లాంట్ నిర్వాహలకు తెలిపిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలం దృష్ట్యా పక్క గ్రామం నుండి ఒక్కొక్క వాటర్ క్యాన్ కి రూ.20 ఖర్చు చేయాల్సి వస్తుందని గ్రామ ప్రజలు తెలిపారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బాలవికాస్ అధికారులపై బాల వికాస్ ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని ప్లాంటును వాడుకలోకి తీసుకురావాలని కోరుతున్నారు.



# దొంగతనాలపై ప్రజలకు అవగాహన



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 10/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని బస్టాండ్ లోమంగళవారంవేసవి కాలం లో జరిగే దొంగతనాలపై ప్రజలకు పోలీ సులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారుజిల్లాఎస్పీ ఎంరాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పట్టణ ఎస్సై మహేష్ కు మార్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ 2 సుబ్రహ్మణ్యం చారి షీ టీం సభ్యులు పో లీసు కళాబృందంతోకలిసి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ సోషల్ మీడియాతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఇంటి నుండి ఇతర ప్రదేశా లకు వెళ్ళినప్పుడు ఇంటి తాళం



వెంట తీ సుకెళ్లాలని సూచించారు మహిళలు ఆభరణాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరా లకు గురైన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలని పోకిరిల ఆగడాలకు 871268 6094 నంబర్ కు కాల్ చేయాలని తెలిపా రు అనంతరం పోలీసు కళాబృందంతో పా టల ద్వారా ప్రజలకు మరింత అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీసు కళాబృందం ఇంచార్జ్ రామంచ తిరుపతి హె డ్ కానిస్టేబుల్ శేషారావు సాయిలు రాజేం దర్ సుప్రజ శ్రీశైలం ప్రేమ్ సింగ్ గోవింద్ తది తరులు పాల్గొన్నారు

## నిరుపేద అంధుడికి ఆపన్న హస్తం అందించిన సర్పంచ్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 10/అక్షరం న్యూస్:

రాజకీయాల్లో ఇచ్చిన హా మీలను మరిచిపోయే ఈ రోజుల్లోవెల్లుట్ల గ్రామ సర్పంచ్ పటేల్ సాయిలు తన నిబ ద్ధతను చాటుకొని గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు ఎన్నికల సమయంలో ఇ చ్చిన మాట ప్రకారంగ్రామానికి చెందిన ఓ నిరుపేద అంధుడికి తనసొంత డబ్బులతో ఆర్థికసాయంఅందిస్తూఆదర్శంగానిలిచారు వెల్లుట్ల గ్రామానికి చెందిన మంగలి రమేష్ కుమారుడుపుట్టుకతోనేఅంధుడుఎటువంటి ఆసరాలేక నిరుపేదరికంతో ఒంటరిగా ని వసిస్తున్నాడుఆ కుటుంబం పడుతున్న ఇబ్బందులనుగమనించిన గ్రామ సర్పంచ్ ప టేల్ సాయిలుగత ఎన్నికల సమయంలో ప్రభుత్వ పింఛన్ మంజూరయ్యేవరకు తన సొంతడబ్బుతోనెలకు2000రూపాయల ఆ ర్థిక సాయం చేస్తానని మాటఇచ్చారు ఇచ్చి న మాటకుకట్టుబడి వెనకడుగు వేయకుం డా సర్పంచ్ పటేల్ సాయిలుతన సొంత డ బ్బులతో అతనికిప్రతి నెలా2000 ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారుప్రభుత్వ పిం ఛన్ మంజూరయ్యేవరకు అతడికి బాసట గా ఉంటాననిఆయనపేర్కొన్నారుపదవి ఉ న్నా లేక పోయినామానవత్వమే ముఖ్యమ ని నిరుపేద అంధుడికినావంతుగా సాయం చేయడం నాబాధ్యతగాభావిస్తున్నానని అ న్నారు ఎలక్షన్లలో కేవలం ఓట్ల కోసమే కా కుండాకష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవాలనే ఆయన తపనచూసి గ్రామస్తులుహర్షం వ్య క్తం చేస్తున్నారు

## హిర ఫౌండేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో

## ఉల్లంపలి, కొండాపూర్ లో పేదలకు వంట సరుకులు పంపిణీ




కరీంనగర్ /చిగురు మామిడి /మార్చ్ 10 (అక్షరం న్యూస్)

పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలందరూ విధిగా ఉపవాస దీక్షలు పాటించాలని ఉపవాస దీక్షలు పాటించేందుకు ఆరోగ్యం సహకరించినప్పటికీ ఉపవాస దీక్షలు పాటించకుంటే అల్లాహ్ యొక్క ఆగ్రహానికి గురవుతారని హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ ముస్లిం సమాజానికి పిలుపు నిచ్చారు. మంగళవారం మండలంలోని ఉల్లంపల్లి కొండాపూర్ గ్రామంలోని తురకకాశ కాలనీలో ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పేదలకు రంజాన్ కిట్లను వంట సామాగ్రిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1500పేద కుటుంబాలకు రంజాన్ కిట్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఇప్పుడు కూడా ఈబృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గత 16సంవత్సరాలుగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ముస్లింలను చేరదీసి హిర ఫౌండేషన్ కరీంనగర్ ద్వారా ఇస్లామిక్ ఆధ్యాత్మిక సేవలను నిరంతరాయంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. హిర ఫౌండేషన్ ద్వారా పవిత్ర రంజాన్ మాసంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉపవాస దీక్షల వెసులుబాటు కల్పించేందుకు బియ్యం వంట సామాగ్రి దుస్తులు సైతం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు హిర ఫౌండేషన్ కరీంనగర్ కు పెద్ద ఎత్తున ఇతోధికంగా విరాళాలు అందించి ఆర్థిక తోడ్పాటుకు సహాయ సహకారాలు అందించగలరని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 9346355306 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో కలీమ్ షరీఫ్, హాఫిజ్ షేఖ్ అహ్మద్ హిఫ్జి, పీఆర్వో మహమ్మద్ రఫీ, అబ్దుల్ రాఫె, ముఫ్తి ఇంతియాజ్ అసాది, వార్డు సభ్యుడు షరీఫ్, అలిఫ్, కొండాపూర్ నూర్ మహమ్మద్, ఖాసీం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు: పతియుద్దీన్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 10/అక్షరంన్యూస్; ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ని లింగంపేట మండలకేంద్రంతో పాటు నల్ల మడుగు కోమటిపల్లి తదితర గ్రామాల మ హిళ సంఘాలభవనాలకునిధులు మంజూ రు చేసిన ఎమ్మెల్యే మదన్మోహన్ కు లిం గంపేట మండలం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకుడు పతియోద్దీన్ కృతజ్ఞ తలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులహయాంలో అ భివృద్ధికి నోచుకోని లింగంపేటమండలం ఎ మ్మెల్యే మదన్మోహన్ హయాంలో గత రెం డున్నరఏళ్ల అనతికాలంలోనే అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు నియోజక వర్గ సమస్యలపై ఆయా శాఖల మంత్రుల తో ఎప్పటికప్పుడు చర్చిస్తూ సమస్యలను పరిష్కరించే ఏకైక ఎమ్మెల్యే మదన్ మోహ న్ అని కొనియాడారు నియోజకవర్గానికి ఇ లాంటి ఎమ్మెల్యే దొరకడంనియోజకవర్గ ప్ర జల అదృష్టమని అన్నారు

## ఇంటర్ పరీక్షకేంద్రాలనుఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్ డి ఓ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి10/అక్షరంన్యూస్:

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష లనిర్వహణనుపర్యవేక్షించే క్రమంలో మంగ ళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్ష కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఆ ర్ డి ఓ ఆర్ ప్రభాకర్ ఆకస్మికంగా తనిఖీ చే శారు ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో పరీక్ష ల నిర్వహణవిధానాన్ని నిశితంగా పరిశీలిం చారు విద్యార్థుల హాజర వివరాలను ఆరా తీశారు పరీక్ష కేంద్రాల్లో తాగునీటిసదుపా యం మెడికల్ కిట్ తో ఏఎన్ఎం అందుబా టులో ఉండడంతో పాటుమౌలికసదుపా యాలను పరిశీలించారు విద్యార్థులకు ఎ లాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌక ర్యాలు కల్పించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు కాపీయింగ్ కు ఎలాంటి అవకాశం లేకుండా పారదర్శకతో పకడ్బం దీగాపరీక్షలునిర్వహించాలనిస్పష్టం చేశారు

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 10 :

న్యూఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా పార్టీ సీనియర్ నాయకురాలు ఎర్రబెల్లి స్వర్ణను ఏఐసీసీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఎర్రబెల్లి స్వర్ణ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఎర్రబెల్లి స్వర్ణ తెలిపారు. తెలంగాణలో మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని మరింత పెంచుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, మహిళా కాంగ్రెస్ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి చదువుకున్న ఊరికి పాఠశాలకు మంచి పేరు తీసుకోవాలి

- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం
- పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెనులను పంపిణీ చేసిన చైర్మన్



కరీంనగర్/జమ్మికుంట/మార్చ్ 10/అక్షరం న్యూస్ :

జమ్మికుంట మండలం లోని వావిలాల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్, నోటుబుక్స్ బాసర సరస్వతి మాత పూజ చేయించిన పెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలో చదివిన విద్యార్థులందరూ పరీక్షలు ఎలాంటి ఒత్తిడి లేకుండా రాసి మంచి మార్కులు తెచ్చుకొని ఊరికి చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వావిలాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వేణుగోపాల్ , వావిలాల మాజీ ఎంపిటి సి బొమ్మకంటి మహీంద్రా చారి , పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609